

# బొమ్మా - బొరుసు

జే. సనారా

"వాన వచ్చేట్లుగా ఉంది"

పేపరు చదువుతున్న గిరి విసుగ్గా 'ఊఁ' కొట్టాడు.

'మీరు చదువుతున్నారులా వుంది' - 'ఊఁ' అన్నాడు.

'పేపరు కాదు - కాలేజీలో -' గిరి తలెత్తి ఆయనకేసి చూశాడు.

'ఒత్తయిన క్రాపులో తెల్లటి వెంట్రుకలు - మీసాలు నల్లరంగు పులుముకున్నట్లున్నాయి. వెండి ఫ్రేము కండ్లజోడు. ఖద్దరు లాల్చీ-పంచె - జరీ మెరుపు కండువా - ఖరీదయిన సెంటువాసన - ఇలాంటి 'బురఖా' మనుష్యులంటె చెడ్డ అసహ్యం గిరికి. డబ్బుకోసం నానాగడ్డీ కరుస్తారు - పదవుల పందెంలో అమాయకపు ప్రాణాలను పణంగా పెడ్తారు. 'నొసలు తోడేలు - నోట ధత్తుడు' లాంటి మనుష్యుల తెగకు చెందినవాడతను. అది మొదటిచూపులోనే పసిగట్టి గిరి అసహ్యంగా మొహం త్రిప్పుకున్నాడు.

'ఇంత చదువే మీరు - ఇంత వయసొచ్చి! - సగం వయసు చదువుకే సరిపోతే. ఈ గవర్నమెంటు హయాములో ఉద్యోగం దొరికేసరికి మిగిలిన సగం వయసూ చెల్లిపోతుంది.

ఈ మాటలని గచ్చుపొద కదలినట్లుగా ఆయన నవ్వుతుంటే గిరి పేపరు మడిచి బ్యాగులో పెట్టాడు.

'అవునండీ స్వతంత్రం వచ్చింది మనకూ - మన దేశానికి కాదు - నియంతృత్వపు పంజరంలో బంధితమయివున్న 'నిరుద్యోగ సమస్యకి - బ్లాక్ మార్కెటింగ్ వ్యవస్థకి పక్షపాత వైఖరికి...'

ఒక ఖద్దరులాల్చీ ఆసామీనుండి ఆశించని, ఊహించని మాటలు వింటున్నాననుకున్నాడు గిరి.

"పదవుల కోసం జరిగే కుమ్ములాటను గమనిస్తున్నారా? కాడెద్దుల మీద నాగలిబరువు రోజు రోజుకి పెంపొందిస్తూ. వాటిని నడపేందుకు 'అతలాకుతలం' అవుతున్నారు. వినాయకు లందరూ..."

ఏదో రహస్యం చెప్తున్నట్లు ముందుకు వంగి అన్నాడు ఆయన.

"మీలాంటి చదువుకున్న యువకులంతా కూడా ఆ కాడెద్దుల లాగానే దాసత్వం చేస్తామంటారేమండీ ఇంకా? స్వతంత్రంగా కొడవలి చేతబట్టి, పంట పండించి కోసుకోనో-సుత్తి, గడ్డపలుగు, పారలతో కష్టించి శ్రమించి ఒక కట్టుగా కలిసి మెలిసి ఈ భూస్వాముల మందంసు బండెల దొడ్లలో బంధించలేరూ—?

ఆయాసంగా ఆగి చెమట తుడ్చుకో సాగాడు.

"ఇప్పటికే సోషలిజమ్, మేడిపండని అంద తెలిసి పోయింది-కాని ప్రజలు అమాయకుల తప్పి దాన్నింకా "ముష్టికాయ"గా మారుస్తున్నా చూడండి-ముష్టికాయ, మేడిపండు కవలపిల్లలయినా ముష్టికాయ తింటే చస్తారని అందరికీ తెలియ పోయినా కొందరికయినా తెలుసంది!...

గిరి నోరు కుట్టేసుకున్నట్లుగా మౌనంగా విం న్నాడు,

రైలు 'మధిర' స్టేషనులో ఆగింది.

"స్టేషను గోల" పట్టించుకోకుండా గిరి "పెద్దమనిషి" గురించి ఆలోచిస్తూ ఉండిపోయాడు.

మొహం చూసి మనిషిని 'దేరీజు' వేయ ఎంత పొరపాటో. అనుకున్నాడు గిరి. దృష్టిలో ఆయన ఊహించని ఎత్తులకు వెది పోయాడు.

"వేరుశెనక్కాయలు తీసుకోండి..."

(మిగతా 47 వ పేజీలో)

# బొమ్మా బొరుసు

(45 వ పేజీ తరువాయి)

గిరి దోసిలిపట్టి దేవుడిప్రసాదం తీసుకున్నట్లుగా తీసుకున్నాడు.

"ఇంకో పదిపైసలవి ఇవ్వరా" ఆయన మాటల్లో భేదం ఇట్టే తెలిసింది గిరికి. ప్లాటుఫారం మీద చిరిగి పీలికలయిన చొక్కా - లాగులతో, భుజానికి జంగిడీతో ఓ కుర్రాడు నిల్చొని ఉన్నాడు. ఓ చిన్న గిద్దెతో కొలిచి. పైన ఓ నాలుగయిదుకాయలు వేసి కాగితంలో చుట్టి, వణుకుతున్న చేతులతో అందించాడు.

ఆ పొట్లం విప్పి ఉలిక్కిపడ్డట్లయి "ఇవి పది పైసలవా? దొంగ వెధవా! ఇంకాసిన్ని వెయ్యి— దోచుకుంటున్నార్రా జనాన్ని— అయినా 'దోపిడీ' లేనిదెక్కడలే" అని అంటూ పొట్లాన్ని కుర్రాడికి వాపస్ చేశాడు - ఆయన కంఠంలో ఇదివరకటి కోమలత్వం - మార్దవత. దుగ్ద, గంభీరత ఇవేమీ లేవు-చూశారా! ఇదో రకం ఎక్స్‌ప్లాయిటేషనండీ! కార్మిక కర్షక సోదరుల రక్తాన్ని జలగల్లా పీల్చి. డబ్బు చేసుకొని దాచుకోవటం ఓ రకం అయితే మోసంతో, ఉపాయంగా ఎదుటివాడి కంట్లు కప్పి అందినకాడికి ఒడుసుకోవటం...ఇదో రకం..." గిరి కేసి తిరిగి అన్నాడాయన.

గిరికి ఆ పిల్లవాడు చేసినదానిలో మోసం ఏమీ కన్పించలేదు, కాని మిన్నకుండా ఉండిపోయాడు.

కుర్రాడు మరోసారి గిద్దెతో చేయిమీదుగా కొలిచి. మరిన్నికాయలు వేసి. ఇచ్చాడు.

రైలు కూత కూసింది, 'పిస్టన్' వెనక్కి-ముందుకు కదలసాగింది.

కుర్రాడి మనసుకూడా 'అలాగే' అయింది.

అక్కడ రైలు ఆగేదే రెండు నిమిషాలు-వాడి బేరమూ పాడయిపోయింది; పోగా లాభమూ లేదు-డబ్బా రాలేదు ఇంకా-

'డబ్బు లివ్వండి సార్...'

'ఏమిట్రా - ఎగవేస్తారేమిటి నీ బోడిడబ్బులు - తియ్యావోయ్ - రూపాయికి చిల్లర ...'

కుర్రాడు రైలుతోబాటు నడుస్తూ, చిల్లర లెక్కపెట్టి ఇచ్చి రూపాయినోటు కొరకు చేయి చాచాడు, కాని ఆయన నింపాదిగా చిల్లర లెక్కపెట్టుకొంటూ 'దొంగను పట్టుకున్నంత సంతోషంగా' ఓ ఇరవయి అయిదుపైసల బిళ్ళను పట్టుకొని వెలుగుకి పెట్టి బొమ్మా బొరుసును తిప్పి తిప్పి చూస్తున్నాడు —

గిరి తన చేతుల్లో ఉన్న కాయలు తినటంమర్చి జరుగుతున్న 'పొడ్పు' కేసి చూస్తూ ఉండిపోయాడు.

నాణెనికి వున్న రెండు పాలుకలు అప్రయత్నంగానే దృగ్గోచరమవుతాయి. కాని మనిషిలోని 'బొమ్మా - బొరుసు'లాంటి మంచి-చెడు రూపాలు ప్రయత్నంగా పరిశీలిస్తే కాని గోచరంకావు'గిరికి ఈ విషయం యిప్పుడిప్పుడే అవగాహన అవుతోంది.

ఆ నాణాన్ని ఆయన గిరికేసిచూపిస్తూ అన్నాడు 'చూశారా: దొంగనాయాల, నన్నే మోసం చేయాలని చూశాడు, తొందరలో 'చెల్లనిది' గుర్తుపట్టానా అనుకున్నాడు...'

గిరికి ఆ నాణెంలో ఏ 'వంకా' కన్పించలేదు. ఏదో అర్థంకాని బాధ అతనిలో బయల్దేరింది. ఆ ఆ 'ఖ, లా' కుండపొట్టమీద ఓ గుద్దుగుద్దిరూపాయినోటు లాక్కొని ఆ కుర్రాడి కిద్దామని అన్పించింది. కాని ఏమిచేయలేకపోయాడు - పైకి ఏమీ అనలేక పోయాడు.

'బాగానే వుందండి దానికేం' అంటూ ఆ నాణేన్ని ( చెల్లదని దాన్ని ) తీసుకొని, రెండు పది పైసలు ఒక అయిదు పైసల బిళ్ళలు 'కొత్తవి' వెదికి యిచ్చాడు.

రైలు వేగం పుంజుకుంటుంది, ప్లాటుఫారం వచ్చింది.

'రూపాయివ్వండి బాబు —'

అతను వినీ విననట్లు తిరిగి బాటిని జాగ్రత్తగా పరిశీలించుకొంటున్నాడు.

రైలుతో పరుగెత్తుకొస్తున్న కుర్రాడు ప్లాటుఫారం చివర దాటగానే, కిటికీ కమ్మీలను పట్టుకొన్నాడు. కాని అంతలో రైలు పట్టాలు మారింది పెద్ద-పెద్ద కుదుపులతో - సన్నటి ఈనెల్లాంటి కుర్రాడి చేతులు 'తప్పనిసరయి' పట్టు వదిలాయి-

గిరి అప్రయత్నంగా కేకవేసి కిటికీలోనుండి తొంగి చూశాడు-

కుర్రాడు ముంగ్లపొదలో పడివున్నాడు-'జంగిడీ' దొర్లుకపోయి నీటికుంటలో తడిసీ తడవనట్లు పడి ఉన్నది. చిల్లర డబ్బులు వేరుశనక్కాయలు గాలికి పోయిన విత్తనాల్లా చెల్లాచెదురుగా పడిఉన్నాయి - ఒకరిద్దరు మనుషులు కుర్రాడి దగ్గరికి (వాళ్లు తినుబండారాలు స్టేషనులో అమ్ముకొనేవాళ్లే) పరుగెత్తుక వస్తున్నారు -

కంపార్టుమెంటులోని మిగతావాళ్లు 'చచ్చాడా ? బ్రతికాడా ?' అని అడుగుతున్నారు -

గిరి ఏమీ మాట్లాడకుండా 'రూపాయినోటును' జేబులో పెట్టుకొంటున్న ఆ 'ఖ-లా' పెద్దమనిషి కేసే 'పిచ్చిపట్టినవాడిలా' చూస్తూ ఉండిపోయాడు-

★

పెంచుకోవడం బావుండదు. ముఖానికి, ముఖ్యంగా మూతికి తగినట్లు మీసాలు పెంచుకోవాలి. కోర మీసాలు, ఫ్రెంచి కట్ మీసాలు. టూత్ బ్రష్ మీసాలు అంటూ చాల రకాలు వచ్చాయి. ఈమధ్య చిన్నమూతి గల వాళ్ళకు. సరిగ్గా వాటి మీద అంటించినట్లు టూత్‌బ్రష్ మీసాలు చాలా బావుంటాయి. నల్లగా, గంభీరంగా వుండే ముఖం వున్నవాళ్ళు కోర మీసాలు పెంచితే చూచే వాళ్ళకు భయంకరంగా వుంటుంది. అలాంటి వాళ్ళు ఏ ఫ్రెంచి కట్ మీసాలో పెంచుకోవాలి, మీసాల విషయంలో చాల శ్రద్ధ, ఓపిక చూపాలి. లేకపోతే అవి మీకు అందాన్ని యివ్వడం మాని వున్న అందాన్నికూడా నాశనం చేస్తాయి, శ్రద్ధగా పెంచలేనివాళ్ళు మీసాలు పూర్తిగా తీసివేయడం శ్రద్ధగా, మీ ముఖానికి తగిన మీసాలు పెంచితే మంచిది, అవి మీకు రెట్టింపు అందాన్ని యిస్తాయనడంలో సందేహంలేదు.

పాదాలంకరణ : చాలా మంది పురుషుల పాదాలు మోటుగా అసహ్యంగా ఉంటాయి. మరీ మోటుపాదాలువుండే వాళ్లు సాక్సు. అందమైన బూటు వేసుకుంటే మంచిది. వస్త్రాలవలెనే వయస్సునుబట్టి (పాయింటెడ్, రౌండ్) బూట్లు వాడాలి. ప్యాంటు కలరుకు మ్యాచ్ అయ్యే సాక్సు వాడితే బావుంటుంది.

ఇతర అలంకరణలు: ఈ రోజుల్లో చాలా మంది పురుషులు పెద్ద డయల్‌వున్న వాచీలు వాడుతున్నారు. వాళ్ళ చేతి సైజునుబట్టి పెట్టుకుంటే బావుంటుంది, అంతే కాని ప్యాషన్ అంటూ పెట్టుకుంటే బావుండదు. యింక వుంగరాలు పెట్టుకునే టప్పుడు చాలా విషయాలు గమనించాలి. తెల్లని వాళ్లు ముదురు రంగు (స్టోను) రాయి వున్నవి పెట్టుకుంటే బావుంటుంది. నల్లటి వాళ్ళు లేతరంగు "రాయి" వున్నవి పెట్టుకోవాలి. వాళ్లు తెల్లని "స్టోను" వున్నవి పెట్టుకుంటే నల్లటి వ్రేళ్ళ మధ్య తెల్లగా మిలమిల మెరుస్తూ చూసేవాళ్ళకు తమాషాగా వుంటుంది.

పై విధంగా పురుషులు కూడ తల అలంకరణ విషయంలో జాగ్రత్త తీసుకుంటే అందమయిన వాళ్లు మరింత అందంగాను. అందంలేని వాళ్ళు కూడా అందంగాను కనిపిస్తారు.




★